




ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 225 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 +https:www.prajarepublic.com + వెల - 1/-
శుక్రవారం 21 మార్చి 2025
RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

# గరళం తాగేస్తున్నారు..

## గుక్కెడు మంచి నీళ్లు ఇవ్వండి మహా ప్రభో

# గ్రామీణ ప్రజలను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ భూతం

## 40 ఏండ్లకే వృద్ధాప్యం మీదపడుతుంది

## కాళ్ళు చేతులు వంకర పోతున్నాయి

**మార్చి 21 ( రిపబ్లిక్ న్యూస్):త్రాగేందుకు గుక్కేడు నీళ్లు లేక గ్రామీణ ప్రజలు అల్లాడిపోతున్నారు. బిందడు మంచి నీళ్ల కోసం మైళ్ల దూరం వెళ్లి తెచ్చుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితిలో ఇబ్బందుల కు గురవుతున్నారు. ఈ సమస్య ఇప్పటిది కాదు. ఎన్నో సంవత్సరం నుండి గ్రామీణ ప్రజలు ఎదురుకుంటున్నదే. ఎం పాపం చేశారని వీళ్లకు ఇంతటి శిక్ష. అధికారుల నిర్లక్ష ఫలితంగానే తాగునీరు అందుకో లేకపోతున్నారు. అధికారులు నిమ్మకు నీరు తెచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. గుక్కేడు మంచి నీళ్ళు ఇవ్వండి మాకు అంటూ అధికారుల కాళ్ళ పడుతున్నారు. నేను నీ ప్రభుత్వాలు మారుతున్నా వీరికి గుక్కడు మంచినీళ్లు ఇచ్చే నాథుడు కరువయ్యాడు.**



పి.నజీర్ అహమ్మద్ కర్నూలు బ్యూరో



సరదాగా ఆడుకోవాల్సిన చిన్నారుల కాళ్లు చేతులు వంకర పోయి 20 ఏళ్లకే వంగి పోతున్నారు. యువకులు 30 ఏళ్లకే వీరికి వృద్ధాప్యం మీద పడుతుంది. ఇంతటి పరిస్థితుల్లో వీరు జీవిస్తున్నారు. ఆదోని ఎమ్మిగనూరు, డోన్, బనగానపల్లె, మంత్రాలయం, నంద్యాల, పాణ్యం,పరిధి లో ఉన్న గ్రామాలలో ఈ పరిస్థితి ప్రజలు ఎదుర్కొంటున్నారు. కర్నూల్ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య రోజురోజుకు ఎక్కువ అయిపోతుంది. రక్షిత మంచినీరు దొరక్క జనం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ గ్రామీణ ప్రాంతాల వైపు అధికారులు, ఎమ్మెల్యే లు వచ్చి సమస్య పరిస్కారం చూపడం లేదు. అక్కడికి వెళ్లి చుస్తే వారు పడుతున్న ఇబ్బంది. క్షేత్ర స్థాయి పరిశీలలో ఎన్నో వాస్తవాలు కళ్లకు కట్టినట్టు కనబడతాయి. ఈ ఫ్లోరైడ్ నీటిని తాగి ఊరు ఊరంతా చిన్న పెద్ద ముసలి తేడా లేకుండా కనీసం నడవలేని పరిస్థితిలో ఉన్నారు. మూ-త్రపిండాల సమస్య మోకాల నొప్పులతో సతవ-తమవుతున్నారు. తీవ్రమైన జ్వరంతో ఇబ్బంది పడుతున్నారు. కొందరు యువకులు ఎదుగుదల లేకుండా పోయింది. పెద్దకడబూరు మండలం చిన్న కడుబూరు కంబాలదిన్నె పీకల పెద్ద జాలవాడి పేద నేలటూరు గ్రామాలలో అధికంగా ఈ సమస్య ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఎమ్మిగనూరు పరిధిలోని మల్కాపురం, దైవం దీన్నే, బైలుప్పల,అగ్రహారం, మంత్రాలయం పరిధిలోని వగరు మాలపల్లి కనకవీడు,సోమల గూడూరు, పల్లిపాడు, తదితర గ్రామాల్లో పరిస్థితి దారుణం గా ఉంది. 2.3 శాతం ఫ్లోరైడ్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కొన్ని రక్షిత మంచి నీటి పథకాలు మరుగున పడ్డాయి. చేతి బోర్లు మీద ఆధారపడి ప్రజలు దాహం తీసుకోవాల్సి వస్తుంది. ఈ నీళ్లు తాగి అందరు మోకాలు పట్టుకోవడం చేతులు వంకర తిరగడం ఎక్కువ గా ఉంది. చాలా మందికి నరాలు పట్టుకోవడము జెరుగుతుంది. ఈ గ్రామాల్లో శుద్ధ జలాని అందించాలని అధికారులు నిర్ణయించారు 1.98 కోట్ల రూపాయలతో ఆర్ ఓ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. అదే ఎందుకు పనికి రాకుండా మిగిలిపోయాయి. మరి కొన్ని ప్రారంభానికి నోచుకోలేదు. మొత్తం 24 ప్లాట్లు ఏర్పాటు చేయగా వీటిలో 16 ప్లాంట్లు పనిచేయడం లేదు. నీరు ఘనంగా మారి ప్రజల ప్రాణాలను హరిస్తుంది.

### భయపెడుతున్న తోన్న ఫ్లోరైడ్ భూతం



బుక్కిట నీరు యువత పాలిట గారళంగా మారి ప్రాణాలను హరిస్తుంది. ఈ నీరు యువతకు శాపంగా మారి జీవితాలను నరక ప్రయంగా మార్చేస్తుంది. తుంగభద్ర నదితో పాటు హంద్రి, కుందు ఏర్లు ఉన్నా పల్లెల్లో మాత్రం రాయలసీమలో ఎక్కడ లేని విధంగా తాగునీటి కష్టాలు తాండవం చేస్తున్నాయి. రోజు రోజు కు



ఫ్లోరైడ్ భూతం యువతరాన్ని కాటేస్తుంది. భయ బ్రాంతులకు గురిచేస్తుంది. కర్నూలు జిల్లాలో 20కి పైగా గ్రామాల ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో వాగులు, వంకల్లో చెలమ నీటితో గొంత నింపుకుంటున్నారు. ఇంకా వేసవిలో గొంతులు ఎండుతున్నాయి.



### రక్షిత నీటి పథకాలకు గ్రహణం...

అక్కడి ప్రజల గొంతు తడవాలంటే వాగులు, వంకల్లో చెలమ నీరే దిక్కు. కొందరు పొలాల నుంచి బోరు నీరు తెచ్చుకుంటున్నారు. వారి సమస్యల పరిష్కారానికి రక్షిత తాగునీటి పథకాలు మంజూరయ్యాయి. కానీ ప్రభుత్వ అలసత్వంతో వాటికి నిధులు మంజూరు కాలేదు. ఫలితంగా 20కి పైగా గ్రామాల గొంతులెండుతున్నాయి. కర్నూలు జిల్లాలో రూ.28.70 కోట్ల నిధులతో చేపట్టిన పథకాలు అలంకారప్రాయంగా మిగిలి పోయాయి. కర్నూలు జిల్లా 106 గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్య తీవరంగా ఉంది. మంచినీళ్లలో ఫ్లోరైడ్ శాతం 1.50 పిపిఎం శాతం దాడితే ఇబ్బంది ఎదురుకోవాల్సి వస్తుందని డాక్టర్లు చెబుతూనే ఉన్నారు గ్రామాల్లో 3 పిపిఎం ఫ్లోరైడ్ శాతం ఉన్నట్లు గుర్తించారు. మరోవైపు గుమ్మడాపురం రక్షిత తాగునీటి పథకం రూ.11.70కోట్లతో చేపట్టారు. ఈ పథకం నిధుల్లేక ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. రెండేళ్ల క్రితం గుత్తేదారు చేసిన పనుల వరకు బిల్లులు చెల్లించారు. ఆ తర్వాత నిధులు మంజూరు కాలేదని పనులు ఆపేశారు.

### తాగు నీటి కష్టాలు తీరడం లేదు

జిల్లాలోని పల్లెల్లో దాహార్తి తీర్చేందుకు 2015-16లో రక్షిత మంచి నీటి పథకాలకు అప్పటి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నందికొట్కూరు మిడుతూరు పరిధిలోని తలముడిపి, కొత్తపల్లి మండలం గుమ్మడాపురం వద్ద కోట్ల రూపాయల అంచనాలతో రెండు పథకాలు ప్రారంభించారు. తలముడిపి పథకానికి అలగనూరు జలాశయం నుంచి, గుమ్మడాపురం పథకానికి కృష్ణానది నుంచి నీటిని అందించాలి. అక్కడ శుద్ధి చేసి పల్లెలకు తాగునీటిని సరఫరా చేయాలని అధికారులు ప్రణాళికలు రచించారు. ఈ రెండు పథకాల ద్వారా 20కి పైగా గ్రామాలకు నీటిని సరఫరా చేయాల్సి ఉంది.15 వేల మందికి తీరని కష్టాలుఅలగనూరుతో పాటు మరో తొమ్మిది గ్రామాలకు తాగు నీరు ఇచ్చేందుకు 14.50 కోట్ల రూపాయలతో తలముడిపి రక్షిత పథకాన్ని చేపట్టారు. ఆ తర్వాత పనులు ప్రారంభం కాగానే ఉప్పలదడియ, మాసపేట రెండు గ్రామాలను ఈ పథకంలో కలిపారు. గుత్తేదారునికి ఇప్పటివరకు 9 కోట్ల రూపాయల వరకు చెల్లించారు. 2018 నాటికి పూర్తి కావాల్సిన పథకం నిధులు అందక జాప్యమైంది. జీఎస్టీ పెరగడంతో వ్యయాన్ని రూ.17 కోట్లకు పెంచి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఇంకా నిధులు విడుదల కాలేదు.





### ఫ్లోరైడ్ సమస్య ఉన్న గ్రామాలు







**ఉమ్మడి కర్నూలు జిల్లాలో 194 గ్రామాల్లో ఫ్లోరైడ్ కోరలు చాచాయి.కర్నూలు జిల్లాలో 106 గ్రామాల్లో ఫ్లోరైడ్ తీవ్రత ఉంది.నంద్యాల జిల్లాలో 88 గ్రామాల్లో ఫ్లోరైడ్ తీవ్రత ఎక్కువగా ఉంది. ఫ్లోరైడ్ సమస్య నివారణ చర్యలు ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆరో ఓ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.**

# అన్ని రాష్ట్రాల రాజధానుల్లో

## వెంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణం: సీఎం చంద్రబాబు

రోజూ ఎంతో మంది భక్తులు తిరుమలకు వస్తున్నారని..

అన్నదానానికి చాలా మంది వితరణ ఇస్తున్నారని సీఎం చంద్రబాబు అన్నారు.



**తిరుమల, మార్చి 21, (రిపబ్లిక్ న్యూస్):** ప్రతిరోజు ఎంతో మంది భక్తులు తిరుమలకు వస్తున్నారని.. అన్నదానానికి చాలా మంది వితరణ ఇస్తున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. మనవడు నారా దేవాంశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం తరిగొండ వెంగమాంబ సత్రంలో దేవాంశ్ పేరుతో అన్నదానం నిర్వహించారు. చంద్రబాబు, కుటుంబ సభ్యులు ప్రసాదాలు వడ్డించారు. అనంతరం చంద్రబాబు తితిదే అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడారు. "భక్తులకు ప్రసాదాలు వడ్డిస్తే వచ్చే తృప్తి వెలకట్టలేనిది. సమాజ హితం కోసం అందరూ పనిచేయాలి. ఏడు కొండలు.. వెంకటేశ్వర స్వామి సొంతం. ఈ ఏడు కొండల్లో ఎలాంటి అపవిత్ర కార్యక్రమాలు జరగకూడదు. నేను ఎప్పుడూ ప్రజాహితం కోసం పనిచేస్తా. తిరుమలలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ఇక్కడి నుంచే ప్రారంభించా. గతంలో ముంతాజ్ హొటల్కు ఇచ్చిన అనుమతులు రద్దు చేస్తున్నాం. ఏడుకొండలను ఆనుకొని ఎక్కడా కమర్షియలైజేషన్ ఉండకూడదు. వేంకటేశ్వరస్వామి ఆస్తులను కాపాడటమే మా లక్ష్యం. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వేంకటేశ్వరస్వామి ఆలయాలను కట్టాలని నిర్ణయం తీసుకున్నాం" అని అన్నారు.

### ఏప్రిల్ 3న ఏపీ క్యాబినెట్ భేటీ



**అమరావతి, మార్చి 21, (రిపబ్లిక్ న్యూస్):** ఏప్రిల్ మూడో తేదీన ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. అమరావతి సచివాలయంలో ఉదయం 11 గంటలకు భేటీ కానుంది. ఈ సమావేశంలో ప్రతిపాదించే అంశాలను మార్చి 27వ తేదీలోగా పంపాలని ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.

### సినీ నటుడు పోసానికి బెయిల్ మంజూరు



**గుంటూరు, మార్చి 21, (రిపబ్లిక్ న్యూస్):** వైకాపా నేత, సినీ నటుడు పోసాని కృష్ణమురళికి గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మీడియా సమావేశంలో అసభ్య పదజాలంతో దూషించినందుకు పోసానిపై సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రస్తుతం పోసాని గుంటూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. తాజాగా పోసాని దాఖలు చేసిన బెయిల్ పిటిషన్పై విచారణ జరిపిన కోర్టు అతడికి బెయిల్ మంజూరు చేసింది.


# మంత్రి ఫరూక్ సతీమణి కన్నుమూత

## ప్రగాడ సంతాపం తెలిపిన సియం, డిప్యూటీ సియం, మంత్రులు, రాజకీయ ప్రముఖులు.

**అమరావతి, మార్చి 21, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సతీమణి షహనాజ్(69) శుక్రవారం ఉదయం హైదరాబాదులో కన్నుమూశారు. షహనాజ్ మృతి విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రివర్గ సహచరులు మంత్రి ఫరూఖ్ కు ఫోన్ చేసి పరామర్శించారు. మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని సీఎం చంద్రబాబు మంత్రి ఫరూక్ తో ఫోన్లో పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వెల్లడించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అజాతశత్రువుగా రాజకీయరంగంలో ఉన్న ఎన్ఎండి ఫరూక్ కుటుంబ బాధ్యతలు అన్నింటిని ఆయన సతీమణి చూసుకున్నారు. నంద్యాలలో స్థానికంగా ఉంటూనే ప్రతి ఒక్కరినీ ఆప్యాయతలతో పలకరించే వ్యక్తిగా ఫరూక్ సతీమణి సెహనాజ్ అందరి మనసులో చిరస్థాయిగా నిలిచారు. గత రెండు సంవత్సరాలుగా ఆమె శ్వాసకోశ ఇబ్బందులకు చికిత్స పొందుతున్నారు. మంత్రి ఫరూక్ సతీమణి ఎన్ఎండి షహనాజ్ పవిత్ర రంజాన్ మాసంలో శుభప్రదమైన శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఈ పవిత్ర రోజున దహన సంస్కారాలు చేయాలని పెద్దలు నిర్ణయించారు. ఈ మేరకు హైదరాబాదులో నాంపల్లి లోని హాజ్ హౌస్ మసీదులో అంతిమ ప్రార్థనలు రాత్రి 8.00 గంటలకు నిర్వహించి, తదనంతరం తద్ఫాయిన్ (ఖననం) డెక్కన్ కాలేజ్ ఎదురుగా ఆగాపుర పాన్ మండి ఖబరిస్తాన్ నందు జరగనున్నాయి.

### చివరి కోరిక మేరకు

ఏపీ న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సతీమణి షహనాజ్ గారి చివరి కోరిక మేరకు అంత్యక్రియల స్థలం ఆగాపుర పాన్ కబరిస్తాన్ లో నిర్వహించేందుకు వారి కుటుంబ సభ్యులు నిర్ణయించారు. సెహనాజ్ తల్లిదండ్రుల తద్ఫాయిన్ (ఖననం) కూడా ఆగాపుర లో జరిగినందున, తన మరణానంతరం తన అంత్యక్రియలను అక్కడే జరపాలని శ్రీమతి షెహనాజ్ గారు ముందే తెలిపినందున, ఆమె కోరిక మేరకు కుటుంబ సభ్యులు ఆగాపురలో సెహనాజ్ గారి పార్థీవ దేహానికి ఖననం చేసేందుకు ఏర్పాట్లు చేశారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com


ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్



# చరిత్రలో నేటి ప్రత్యేకత

- అంతర్జాతీయ భూగోళ దినోత్సవం
- ప్రపంచ కవితా దినోత్సవం
- అంతర్జాతీయ జాతి వివక్ష నిర్మూలన దినోత్సవం
- ప్రపంచ అటవీ దినోత్సవం
- ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం
- అంతర్జాతీయ రంగుల దినోత్సవం
- ప్రపంచ తోలుబొమ్మలాట దినోత్సవం
- భూమిపై పగలు రాత్రి సమయాలు సరిసమానంగా ఉండే రోజు.
- 1768: ఫ్రాన్స్ కు చెందిన గణిత, భౌతిక శాస్త్రవేత్త జోసెఫ్ ఫోరియర్ జననం (మ.1830).
- 1916: ప్రముఖ సెహనాయి విద్వాంసుడు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ జననం (మరణం:2006). (చిత్రంలో)
- 1923: సహజ యోగ సంస్థ ప్రారంభకురాలైన భారత మహిళ నిర్మల శ్రీవాత్సవ జననం (మరణం:2011).
- 1933: పేరిణి శివతాండవము, నవజనార్దనం వంటి ప్రాచీన నాట్యరీతుల్ని తిరిగి వెలుగులోకి తెచ్చిన నాట్యాచార్యుడు నటరాజ రామకృష్ణ జననం (మ. 2011)
- 1978: ప్రముఖ భారత సినీనటి రాణీ ముఖర్జీ జననం.
- 1990 : దక్షిణాఫ్రికా పాలనలో 75 సంవత్సరములు గల నమీబియా కు స్వాతంత్ర్యం.


భూగోళ దినోత్సవం


కవితా దినోత్సవం



జాతి వివక్ష నిర్మూలన దినోత్సవం


అటవీ దినోత్సవం




డౌన్ సిండ్రోమ్ దినోత్సవం



రంగుల దినోత్సవం


తోలుబొమ్మలాట దినోత్సవం



పగలు రాత్రి సమయాలు సరిసమానంగా ఉండే రోజు


జోసెఫ్ ఫోరియర్


ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్


నిర్మల శ్రీవాత్సవ


నటరాజ రామకృష్ణ


రాణీ ముఖర్జీ


నమీబియా

# సినిమా లేదు.. హిట్ లేదు.. అయినా :సమంత ఎమోషనల్

**అభిమానుల ప్రేమను కొనియాడారు నటి సమంత. వారి వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని గుర్తు చేసుకున్నారు.**



అభిమానులు తనపై చూపిస్తోన్న ప్రేమకు ధన్యవాదాలు చెప్పారు నటి సమంత. వారి ప్రేమ వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానంటూ భావోద్వేగానికి గురయ్యారు. చెన్నై వేదికగా ఇటీవల జరిగిన బిహైండ్వుడ్స్ అవార్డుల వేడుకలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. 2010 నుంచి స్ఫూర్తిదాయక పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తున్నందుకు ఆమెను కె.బాలచందర్ హాల్ ఆఫ్ ఫేమ్ అవార్డుతో సత్కరించారు. అవార్డు అందుకున్న అనంతరం ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఈ అవార్డు అందుకున్నందుకు నాకెంతో సంతోషంగా ఉంది. కె. బాలచందర్ సర్ పేరుతో ఈ అవార్డు అందుకోవడం చాలా ప్రత్యేకం. ఆయన ఎన్నో అద్భుతమైన పాత్రలను మనకు పరిచయం చేశారు. ఆయన తెరకెక్కించిన చిత్రాల్లో స్త్రీ పాత్రలు ఎంతో సహజంగా ఉంటాయి. ఆయన సినిమాల నుంచి నేనెంతో స్ఫూర్తి పొందా. ఈరోజు నా జీవితం పరిపూర్ణమైనట్లు అనిపిస్తుంది. ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసినవారందరికీ ధన్యవాదాలు. సాధారణంగా ఒక సినిమా హిట్ అయితే మనల్ని ప్రేమించేవారు ఉంటారు. కానీ, రెండేళ్లు అయింది ఒక్క తమిళ సినిమా చేయలేదు. ఈ మధ్యకాలంలో హిట్ అందుకోలేదు. అయినా నా పై మీ ప్రేమ ఏమాత్రం తగ్గలేదు. మీ ప్రేమను చూస్తుంటే నాకు మాటలు రావడం లేదు. ఇంత ప్రేమ పొందేందుకు నేనేం చేశానో కూడా నాకు తెలియదు. మీరు లేకుండా నేను లేను" అని ఆమె చెప్పారు. అభిమానులు డ్యాన్స్ చేయమని కోరగా.. తాను ఇప్పుడే యాక్షన్ సీక్వెన్స్ చేసి వచ్చానని.. డ్యాన్స్ చేయలేనని తెలిపారు. అభిమానుల ప్రేమకు రుణపడి ఉంటానని అన్నారు. చెన్నైకు చెందిన సమంత 'ఏమాయ చేసావె' తో నటిగా తెరంగేట్రం చేశారు. కెరీర్ ఆరంభం నుంచి ఆమె తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస సినిమాలు చేసి స్టార్ హీరోయిన్గా గుర్తింపు తెచ్చుకున్నారు. 2022లో విడుదలైన 'కాతు వక్కుల రెండు కాదల్ తర్వాత ఆమె తమిళంలో ఏ ప్రాజెక్టు ఓకే చెప్పలేదు. సమంత కొంతకాలంగా సినిమాల్లోనే కాకుండా సిరీస్ ల్లోనూ యాక్ట్ చేస్తున్నారు. ఇటీవల ఆమె 'సిటడెల్ హనీ బన్నీ'తో ప్రేక్షకులను అలరించారు. ప్రస్తుతం ఆమె చేతిలో 'రక్త బ్రహ్మాండ్', 'మా ఇంటి బంగారం' చిత్రాలు ఉన్నాయి. ఆమె నిర్మాతగా వ్యవహరించిన 'శుభం' త్వరలో విడుదల కానుంది.

రిపబ్లిక్ సినిమా CINEMA

# యాక్టింగ్‌తో అదరగొట్టిన గౌతమ్.. మహేశ్ అభిమానులు ఫిదా

**నటుడు మహేశ్ బాబు తనయుడు గౌతమ్ ప్రస్తుతం యాక్టింగ్లో శిక్షణ తీసుకుంటున్న విషయం తెలిసిందే. తన యాక్టింగ్ స్కిల్స్ను బయట పెడుతూ ఇటీవల అతడు ఒక స్కిట్లో పాల్గొన్నాడు.**



నటుడు మహేశా బాబు తనయుడు గౌతమ్ గత కొంతకాలంగా అమెరికాలో ఉంటోన్న విషయం తెలిసిందే. న్యూయార్క్లోని ప్రముఖ యూనివర్సిటీలో అతడు నటనలో శిక్షణ తీసుకుంటున్నాడు. ఇందులోభాగంగానే తనలోని యాక్టింగ్ స్కిల్స్ను బయట పెడుతూ ఇటీవల అతడు ఒక స్కిట్లో పాల్గొన్నాడు. తోటి విద్యార్థితో కలిసి అతడు చేసిన ఈ స్కిట్ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారింది. వీడియో ఆరంభంలో చిరునవ్వుతో ప్రశాంతంగా కనిపించిన గౌతమ్.. కొద్ది క్షణాల్లోనే ఆగ్రహావేశాలకు లోనై సంభాషణలు చెబుతూ కనిపించారు. దీనిని చూసిన నెటిజన్లు గౌతమ్పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. గౌతమ్ యాక్టింగ్ భలే చేస్తున్నాడంటూ మెచ్చుకుంటున్నారు. గౌతమ్ ఇప్పటికే గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. తన తండ్రి బాటలోనే నటుడిగా రాణించాలని ఆశిస్తున్నాడు. ఇందులోభాగంగానే యాక్టింగ్లో శిక్షణ తీసుకుంటున్నాడు. కొంతకాలం క్రితం లండన్లో తొలి స్టేజ్ ప్రదర్శన ఇచ్చాడు. ఈవిషయాన్ని తెలియజేస్తూ నమ్రత ఇన్స్టాలో పోస్ట్ కూడా పెట్టారు. "గౌతమ్ ఫస్ట్ థియేటర్ స్టేజ్ పెర్ఫామెన్స్ అద్భుతంగా ఉంది. చూసిన వారంతా ఎంజాయ్ చేశారు. చిన్నారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు 'జాయ్ ఆఫ్ డ్రామా' నిర్వహించే సమ్మర్ ప్రోగ్రామ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. స్నేహితులు, కుటుంబంతో కలిసి ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. గౌతమ్ బాల నటుడిగా తెరంగేట్రం చేసిన విషయం తెలిసిందే. మహేశ్ హీరోగా తెరకెక్కిన '1 నేనొక్కడినే'లో కనిపించి అలరించాడు. మరోవైపు, మహేశ్ కుమార్తె సితార సైతం వరుస వాణిజ్య ప్రకటనలు చేస్తోంది. ఇప్పటికే నగల దుకాణానికి బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరించిన తను.. తండ్రితో కలిసి తాజాగా దుస్తుల బ్రాండ్ ప్రకటనలో యాక్ట్ చేసింది.

రిపబ్లిక్ స్పోర్ట్స్

# ఐపీఎల్ 2025.. టాప్ - 4లో ఎవరు ఉండొచ్చంటే?

**భారీ మార్పులతో ఈసారి ఐపీఎల్ లోకి పది జట్లు అడుగుపెట్టాయి. ఎవరు ప్లేఆఫ్స్కు చేరుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. సీజన్ ప్రారంభానికి ముందే పలువురు మాజీలు తమ అంచనాలను వెల్లడించారు.**



ప్రపంచంలోనే మెగా లీగ్కు వేళ్లింది. శనివారం నుంచి ఐపీఎల్ 2025 మొదలుకానుంది. తొలి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ కోల్కతా - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు -జట్ల మధ్య జరగనుంది. ఈసారి ఏయే జట్లు ప్లేఆఫ్స్కు చేరుకుంటాయో ఇప్పుడే చెప్పడం కష్టమే. కానీ, మాజీ క్రికెటర్లు మాత్రం తమ అంచనాలతో వచ్చేశారు. భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్, మైకెల్ వాన్, ఆడమ్ గిల్ క్రిస్ట్, షాన్ పొలాక్ తదితరులు స్పందించారు. వీరెవరూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఎంపిక చేయకపోవడం గమనార్హం. ఎక్కువమంది సీఎస్కే వైపు మొగ్గు చూపలేదు. రోహన్ గావస్కర్, హర్షా భోగ్లే ఆర్సీబీని సెలక్ట్ చేశారు.

### ఎవరు ఏం చెప్పారంటే?

**వీరేంద్ర సెహ్వాగ్:** ముంబయి ఇండియన్స్, సన్రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, లఖ్ నవూ సూపర్ జెయింట్స్
**ఆడమ్ గిల్ క్రిస్ట్:** పంజాబ్ కింగ్స్, ముంబయి, సన్రైజర్స్, గుజరాత్ టైటాన్స్
**రోహన్ గావస్కర్:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, ముంబయి ఇండియన్స్
**హర్ష భోగ్లే:** ముంబయి ఇండియన్స్, సన్రైజర్స్, కోల్కతా నైటైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
**షాన్ పొలాక్:** ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్, సన్రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్
**మనోజ్ తివారీ:** సన్ రైజర్స్, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, కోల్కతా
**సైమన్ డౌల్:** చెన్నై సూపర్ కింగ్స్, కోల్కతా నైటైడర్స్, సన్రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్
**మైకెల్ వాన్:** గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్, కోల్కతా నైటైడర్స్, పంజాబ్ కింగ్స్

## ఇంటి చిట్కాలు

# కొయ్యకుండానే తీపిగా ఉన్న ఎర్రటి పుచ్చకాయను కొనేయొచ్చు, ఎలానో తెలుసా?


**చాలా సార్లు మార్కెట్ నుంచి పుచ్చకాయను తీసుకువచ్చినప్పుడు అది తియ్యగా ఉండదు. పచ్చిగా ఉండి.. లోపల అంతా తెల్లగా ఉంటుంది. ఇలాంటి పుచ్చకాయ రుచిగా లేకపోవడమే కాకుండా.. దీన్ని తినడానికి ఎవరూ ఇష్టపడరు.**

వేసవి కాలం వచ్చేసింది. ఈ సీజన్లో పుచ్చకాయను ఎక్కువగా తింటారు. పుచ్చకాయల దాదాపు 90 శాతం నీటితో నిండి ఉంటుంది. ఇది వేసవిలో శరీరాన్ని హైడ్రేట్గా ఉంచుతుంది. ఇప్పటికే మార్కెట్లో పుచ్చకాయలు విరివిగా లభిస్తున్నాయి.. పుచ్చకాయలో విటమిన్ ఏ, బి కాంప్లెక్స్, సి, పొటాషియం మీ చర్మానికి పోషణ అందిస్తాయి. వీటితో పాటు.. పుచ్చకాయలోని లైకోపీన్, బీటా - కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఎండాకాలంలో డీహైడ్రేట్ అవ్వకుండా పుచ్చకాయ కాపాడుతుంది. అయితే, చాలా సార్లు మార్కెట్ నుంచి పుచ్చకాయను తీసుకువచ్చినప్పుడు అది తియ్యగా ఉండదు. పచ్చిగా ఉండి.. లోపల అంతా తెల్లగా ఉంటుంది. ఇలాంటి పుచ్చకాయ రుచిగా లేకపోవడమే కాకుండా.. దీన్ని తినడానికి ఎవరూ ఇష్టపడరు. అయితే, కొన్ని సులభమైన చిట్కాలు ఫాలో అయితే కొయ్యకుండానే మంచి తీపి, ఎర్రటి పుచ్చకాయను కొనవచ్చు. ఆ చిట్కాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

### పుచ్చకాయ రెండు రకాలు



సాధారణంగా మార్కెట్లో రెండు రకాల పుచ్చకాయలు అందుబాటులో ఉన్నాయి. ఒకటిది విరివిగా దొరికే సాధారణ పుచ్చకాయ. రెండోది కిరణ్ రకం వాటర్ మిలన్. ఇది ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటుంది. అంతేకాకుండా గుడ్డు ఆకారంలో ఉంటుంది. దీనిపై చర్మం కూడా చాలా పల్చగా ఉంటుంది. ఇక, మొదటి రకం దేశవాళీ పుచ్చకాయ. ఇది ఆకుపచ్చ మచ్చలు, గీతలతో ఉంటుంది. ఇది చాలా మార్కెట్లో ఎక్కువగా దొరుకుతుంది. అయితే, మంచి పుచ్చకాయను ఎలా కొనాలో తెలుసా?



### బరువు చెక్ చేయండి



పుచ్చకాయను మార్కెట్లో కొన్నప్పుడు దాని బరువును తనిఖీ చేయండి. పండిన పుచ్చకాయ బరువు ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువ. పుచ్చకాయ బరువు ఎక్కువగా ఉంటే అది తియ్యగా ఉందని అర్థం. లోపల జ్యూసీ రసంతో నిండి ఉందని మనం అర్థం చేసుకోవచ్చు. చాలా మంది బయటి షైన్గా ఉండే పుచ్చకాయను కొనడానికి ఇష్టపడతారు. అయితే లేత పుచ్చకాయలు లోపల భాగం ఎండిపోయి లేదా రంగు మరి ఉండవచ్చు. అందుకే బరువు ఎక్కువ ఉన్న పుచ్చకాయల్ని కొనండి.

### పసుపు మచ్చలు ముఖ్యం



పుచ్చకాయ అడుగున పసుపు రంగు మచ్చలు ఉంటే అది ఎండలో బాగా పండిందని సూచిస్తుంది. ఎందుకంటే ఈ భాగం నేలపై ఉంటుంది. సూర్యుని వేడికి ఉడికిపోయే భాగం. ముదురు పసుపు లేదా లేత నారింజ రంగులో ఉంటే పుచ్చకాయ పూర్తిగా తీపిగా, జ్యూసీగా ఉందని అర్థం. అందుకే ఇలాంటి పసుపు మచ్చలు ఉన్న కాయల్ని కొనండి.

### హాలో సౌండ్ ట్రిక్




ఇది పుచ్చకాయను తట్టే టెక్నిక్. పుచ్చకాయను కొనేటప్పుడు ముందుగా దాన్ని తేలికగా తట్టి శబ్దం వినండి. వచ్చే సౌండ్ బోలుగా ఉంటే పుచ్చకాయ పూర్తిగా పండిందని అర్థం. లోపల నుంచి జ్యూసీగా, తియ్యగా ఉందని మనం అర్థం చేసుకోవచ్చు. అదే శబ్దం గట్టిగా వినిపిస్తే పుచ్చకాయ పచ్చిగా లేదా రుచి లేకుండా ఉండవచ్చు.

### పుచ్చకాయ చారలు



పుచ్చకాయ చారలు కూడా దాని నాణ్యతను సూచిస్తాయి. ముదురు ఆకుపచ్చ, లేత పసుపు చారాలు స్పష్టంగా ఉంటే పుచ్చకాయ పూర్తిగా పండిందని అర్థం. అదే పుచ్చకాయపై అస్పష్టంగా లేచ చారలు ఉంటే లోపల పచ్చిగా, తెల్లగా ఉందని అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా పుచ్చకాయపై తెల్లటి మచ్చలు కనబడితే ఆ కాయ కొనవద్దు.

### పుచ్చకాయ షేప్



పుచ్చకాయ షేప్ కూడా చాలా ముఖ్యం. గుండ్రంగా, ఏకరీతి ఆకారంలో ఉండే పుచ్చకాయలు తియ్యగా ఉంటాయి. అదే పొడుగ్గా లేదా అసమాన ఆకారంలో ఉంటే వాటికి రుచి తక్కువగా ఉండవచ్చు. అలాగే, పుచ్చకాయ పైభాగం మెత్తగా ఉంటే అది లోపల కుళ్లిపోయిందని అర్థం. అంతేకాకుండా తెల్లటి ఛాయ ఉంటే మాత్రం అది ఇంకా పచ్చిగానే ఉందని అర్థం. ఇలాంటి కాయలు కొనకండి.

### కల్తీ పుచ్చకాయతో జాగ్రత్త

- పుచ్చకాయ పండటానికి కార్బైడ్ అనే కెమికల్ను ఉపయోగిస్తారు. దీంతో పుచ్చకాయపై అక్కడక్కడా పసుపు రంగు కనిపిస్తుంది. ఇలాంటి పుచ్చకాయను తినేముందు ఉప్పు నీటితో బాగా కడిగి తినడం మంచిది.
- పుచ్చకాయను కొనేటప్పుడు బాగా చెక్ చేయండి. పుచ్చకాయపైన చిన్న చిన్న రంధ్రాలు ఉంటే జాగ్రత్త. ఎందుకంటే రంధ్రాలు ఉన్న పుచ్చకాయలకు ఇంజెక్షన్ చేసినట్లు అర్థం
- సింపుల్ టెస్ట్ ఫాలో అవ్వడం ద్వారా కల్తీ పుచ్చకాయను కనిపెట్టవచ్చు. మీరు ఒక పుచ్చకాయ కొనడానికి వెళ్ళినప్పుడు, ముందుగా దాని ముక్కను కోసి ఇవ్వమనండి. ఆ తర్వాత ముక్కపై దూదితో లేదా టిష్యూ పేపర్తో అక్కడక్కడా రుద్దండి. దూది ఎరుపు లేదా గులాబీ రంగులోకి మారితే, దానిలో రసాయనాలు కలిపారని అర్థం. దూది ఎరుపు రంగులోకి మారకపోతే అది స్వచ్ఛమైనది అని గుర్తించుకోండి.